# డెయిరీ షెడ్ ప్రారంభించిన రేగా

**శామ్, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జాడి రామనాథంకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం కింద మంజూరైన డెయిరి యూనిట్ షెడ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దళిత బంధు పథకం ద్వారా దళితులకు చేయూతనిస్తూ వారిని అన్ని రంగాలలో ఎదిగేలా ప్రోత్సహిస్తున్నదని ఆయన అన్నారు. దళిత బంధు పథకం దళితులను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయడంతో పాటు ఐక్యతకు నిదర్శనంగా మారిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలు నిజం అవుతున్నాయని దళితుల జీవితాలలో వెలుగులు నింపేలా దళితులను బలోపేతం చేసేదందుకు ఎటువంటి పూజ తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా నేరుగా దళితులకు రూ.10 లక్షలను అందించే గొప్ప పథకం దళిత బంధు అని అన్నారు. దళిత బంధు పథకాన్ని సీఎం కేసీఆర్ రూపకల్పన చేసి ఒక యజ్ఞంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ఇది ఎంతో అద్భుతమైన పథకం అని ఇటువంటి పథకం గతంలో ఎప్పుడు కూడా చూడలేదని తెలిపారు. ఇంత గొప్పగా విజయవంతం చేసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్న సీఎం కేసీఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి దినోత్సవ వేడుకల సందర్భంగా

# మహిళలకు ఆటల పోటీలు

**శామ్, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**



సింగరేణి దినోత్సవము-2022 ను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం 4.00 గం కొత్తగూడెం సింగరేణి హై స్కూల్ ఆవరణ కార్పొరేట్ ఏరియాలోని మహిళలకు బాంబ్ ఇన్ సిటి, మ్యూజికల్ చైర్, పాసింగ్ బాల్ వంటి ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన వెల్ఫేర్ పర్సనల్ జిఎం కె. బసవయ్య మాట్లాడుతూ ఈనెల 23 న కార్పొరేట్ ఏరియా, కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు జరుగు సింగరేణి దినోత్సవమును పురస్కరించుకొని కార్మికులు వారి కుటుంబ మహిళల కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఆటలు పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు వారు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇదే స్ఫూర్తితో అధికారులు, కార్మికులు, వారి కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని సింగరేణి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు ది. 23 జరుగు సింగరేణి దినోత్సవం నాడు బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ కె. శ్రీనివాసరావు, సీనియర్ పిఓలు గట్టు స్వామి, శివకుమార్, సేవ సెక్రెటరీ మునీలా, ఎస్-ఎస్ఎస్ సమన్వయకర్త షరీఫ్, సుజాత, మీనా కుమారి, రాజేశ్వరి, బిందు, ఇతర సేవా సభ్యులు, కార్మిక కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రగ్గులు పంపిణీ చేసిన జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె.బసవయ్య

**శామ్, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**



శ్రీ శ్రీ శ్రీ చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనములతో మంగళవారం సాయంత్రం వికాస తరంగిణి, కొత్తగూడెం శాఖ వారి ఆధ్వర్యంలో స్నేహలతా-సంధ్యలతా అనాదాశ్రమంలో అనాధ పిల్లలకు మరియు వృద్దులకు చలి తీవ్రత పెరుగుతున్న సందర్భంగా '68' బ్లాంకెట్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె. బసవయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సింగరేణి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, సింగరేణి లోని సామాజిక స్పృహ ఉన్న అధికారులు ఎన్నో సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందు లో భాగంగానే అనాధ ఆశ్రమాలకు, వృద్ధ ఆశ్రమాలకు ఏదో ఒక రూపంలో సింగరేణి మరియు సింగరేణి అధికారులు సహకారం అందిస్తున్నారని కొనియాడారు. జిఎం పర్సనల్ బసవయ్య మాట్లాడుతూ చలి తీవ్రత పెరుగుతున్న సందర్భంలో వికాస తరంగిణి కొత్తగూడెం వారు అనాధ పిల్లలకు మరియు వృద్దులకు బ్లాంకెట్ లు పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని అన్నారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో సమాజంలోని పెద ప్రజలకు, పీడిత ప్రజలకు, వృద్దులకు అనాధ పిల్లలకు అన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భద్రాచలం వరదల సమయంలో ఆర్థిక, ఎన్నో వితరణ కార్యక్రమాలు నిర్వహించారని, అందులో నేను కూడా భాగస్వామిని అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సామాజిక సేవా దృక్పదం, ఇతరులకు సహాయ పడాలనే మంచి ఆలోచన చాలా కొద్ది మందిలోనే ఉంటుందని, అలాంటి మంచి కార్యక్రమాలకి, వ్యక్తులకి మనం ప్రోత్సహించాలని హితవు పలికారు. సింగరేణి సంస్థ నుండి మరియు వ్యక్తిగతంగా కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకి తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ కె.బసవయ్య, డిజిఎం పర్సనల్ వెల్ఫేర్ కె.శ్రీనివాసరావు, కొత్తగూడెం వైస్ చైర్ పర్సన్ దామోదర్, లక్ష్మీదేవిపల్లి ఉపసర్పంచ్ రమేష్, రమాదేవి, వికాస తరంగిణి కొత్తగూడెం శాఖ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, పి.ఎస్.వెంకటేశ్వర షాబు తదితరులు పాల్గొన్నారు.




# 23న సింగరేణి డే ఘనంగా నిర్వహణ

- హాజరు కానున్న సిఎండి శ్రీధర్
- ప్రముఖ సినీ గాయకులతో కల్చరల్ ప్రోగ్రామ్స్

**శామ్, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**

134 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ ప్రభుత్వ సంస్థ ఈనెల 23న ప్రకాశం స్టేడియంలో సింగరేణి దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారని డైరెక్టర్ పా ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం హెడ్ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించినా ఆయన మాట్లాడుతూ... 2022 ఈ సంవత్సరం సింగరేణి డే అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్ హాజరవుతున్నారని అన్నారు. 23వ తారీఖున ఉదయం 9:30కు పతాకావిష్కరణ ఉంటుం దని, స్టాల్స్ ప్రారంభం ఉంటదని, అలాగే ప్రకాశం స్టేడియంలో నూతనంగా నిర్వహించిన స్టేజి ఆవిష్కరణ ఉంటుందని, అనంతరం బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని సాయంత్రం సినీ టీవీ యాంకర్ గాయని గాయకులతో కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన కరపత్రాలు గోడపత్రికలు ఆవిష్కరించారు. సింగరేణి ఎంప్లాయిస్ అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ పర్సనల్ జిఎం కే.బసవయ్య, జిఎం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.





# టీఎన్జీవోస్ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**శామ్, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు షేక్.అప్జల్ హసన్ పలు ఉద్యోగుల సమస్యల పరిష్కారం గూర్చి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను కలిసి విన్నవించగా,సానుకూలంగా తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అప్జల్ హసన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు విన్నవించినా వెంటనే పరిష్కరిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఉద్యోగుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తాలూకా యూనిట్ కార్యదర్శి సవర్జన్ పాల్,డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హకీమ్,ఐసిడిఎస్ ఏసీడీపీఓ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.